తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శనివారం, నవంబర్ 22, 2025 | సంపుటి-1 సంచిక-339 పేజీలు- 10

The Largest Readers Local Digital Daily

# చెత్త తొలగింపు

## సిరి కథనానికి స్పందించిన అధికారులు




నార్సింగి, నవంబర్ 21 (సిరి న్యూస్ ): మండల పరిధిలోని శంఖాపూర్ పల్లె ప్రకృతి వనంలో చెత్త వేయడంపై సిరి పత్రికలో శుక్రవారం "చెత్త డంపింగ్ యార్డులుగా మారుతున్న పల్లె ప్రకృతి వనాలు" శీర్షికతో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. పల్లె ప్రకృతి వనంలో పేరుకుపోయిన చెత్తను శంఖాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక ఎట్టకేలకు తొలగించారు. ఈ సందర్భంగా కార్యదర్శి మౌనిక మాట్లాడుతూ.. గ్రామంలో పరిశుభ్రత పాటించడం అందరి బాధ్యత అని, అందుకు ప్రతీ ఒక్కరూ తోడ్పాటును అందించాలని కోరారు. చెత్తను గ్రామ పంచాయతీ నుంచి చెత్త సేకరణ కోసం వచ్చే ట్రాక్టర్ లోనే వేయాలని లేదా వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# మెదక్ జిల్లాలో రెచ్చిపోతున్న ఇసుకాసురులు!

## హల్దివాగు నుంచి ఇసుక తోడుతున్న అక్రమార్కులు

- ప్రతీరోజు వందల టిప్పర్లలో అక్రమ రవాణా
- నెలరోజుల్లో సుమారు రూ. 15 కోట్ల దందా
- అనుమతి ఉందనే సాకుతో మాఫియా ఆగడాలు
- సర్కారు ఆదాయానికి భారీగా గండి
- అధిక లోడుతో ఇతర ప్రాంతాలకు తరలింపు
- మౌనం వహిస్తున్న కలెక్టర్, ఎస్పీ
- భారీ స్థాయిలో అధికారులకు ముడుపులు







అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. మెదక్ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న హల్దివాగు నుంచి దర్జాగా తోడేస్తున్నా అడిగేవారు లేకపోవడంతో అడ్డూఅదుపు లేకుండా జోరుగా దందా నడుస్తోంది. నిబంధనలకు పాతరేసి వాగులను లూటీ చేస్తున్నా రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు ఒక్క కేసూ నమోదు చేయకపోగా ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ అవసరాల కోసమంటూ సాకులు చెబుతూ తప్పించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి, పగలు లేకుండా వందల సంఖ్యలో భారీ టిప్పర్లలో కమర్షియల్ నిర్మాణాలకు ఇసుక తరలిపోతున్నది. అయితే ట్రిప్పు లెక్కన రేట్ ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అధికారుల వైఖరితో సర్కారు ఆదాయానికి గండి పడుతోంది. నెలరోజులుగా అక్రమార్కులు రూ. 15 కోట్ల దందా చేసినట్లు విశ్వసనీయ సమాచారం. కమర్షియల్ అవసరాల కోసం ప్రభుత్వ క్వారీల నుంచి ఇసుక తీసుకోవాలనే నిబంధన ఇక్కడ బుట్ట దాఖలవుతోంది. కమర్షియల్ నిర్మాణాలకు సైతం హల్దివాగు నుంచి ఇసుకను డంప్ చేసుకుని తరలిస్తున్నారు. ఇందుకోసం ఆయా అధికార యంత్రాంగానికి భారీ స్థాయిలో చేతులు తడుపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం శోచనీయం. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి అనుమతి ఉన్న ప్రాంతాల్లో అధిక లోడుతో ఇసుక రవాణా చేయవద్దని కఠిన నిబంధనలు పెడుతున్నా ఎలాంటి అనుమతి లేకుండా యథేచ్ఛగా మెదక్ జిల్లాలో మాత్రం ఇసుక రవాణా కొనసాగిస్తున్నా అధికారులు పట్టించుకోక పోవడం గమనార్హం. (నిఘా విభాగం-సిరిన్యూస్)

3

# ప్రతి విద్యార్థిలో శాస్త్రవేత్త, ఇంజనీర్ దాగివున్నారు

- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు
- సైన్స్ ఫెయిర్ ప్రతిభను వెలికి తీస్తోంది...
- బీసీ వసతి గృహానికి బెడ్స్ అందజేత
- కంప్యూటర్ ల్యాబ్స్ ప్రారంభించిన మాజీ మంత్రి

2



సిద్దిపేట, నవంబర్ 21 (సిరిన్యూస్): ప్రతి విద్యార్థిలో శాస్త్రవేత్త, ఇంజనీర్ ఉంటారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు సూచించారు. సిద్దిపేట బాలికల ఉన్నత పాఠశాల లో జరుగుతున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారిని అభినందించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లా డుతూ, కంప్యూటర్ యుగం పోయి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ యుగం వచ్చిందని, ప్రస్తుతం స్టార్ట్ ఆఫ్ యుగం కొనసాగుతుందని, డిగ్రీ, బీటెక్ చదివి న విద్యార్థులు అద్భుతమైన ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని చెప్పారు. ఇన్నోవేషన్ కి ఆకాశమే హద్దుగా విద్యార్థులు కృషి చేయాలని సూచించా రు.

# భూ ఆక్రమణలపై ఉక్కుపాదం

- సీతారామపురం కాలనీలో పూర్తి స్థాయి సర్వే ద్వారా ఆక్రమణల గుర్తింపు
- పార్కులు, ప్రార్థన స్థలాలు, అంతర్గత రహదారుల కబ్జాలపై ఎమ్మెల్యే జీఎంఆర్ తీవ్ర ఆగ్రహం
- జిహెచ్ఎంసి, నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

**త్వరితగతిన ఆక్రమణలు తొలగించాలని ఆదేశాలు**



2

# ప్రతి విద్యార్థిలో శాస్త్రవేత్త, ఇంజనీర్ దాగివున్నారు



- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు
- సైన్స్ ఫెయిర్ ప్రతిభను వెలికి తీస్తోంది...
- బీసీ వసతి గృహానికి బెడ్స్ అందజేత
- కంప్యూటర్ ల్యాబ్స్ ప్రారంభించిన మాజీ మంత్రి

**సిద్దిపేట, నవంబర్ 21 (సిరిన్యూస్):** ప్రతి విద్యార్థిలో శాస్త్రవేత్త, ఇంజనీర్ ఉంటారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు సూచించారు. సిద్దిపేట బాలికల ఉన్నత పాఠశాల లో జరుగుతున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారిని అభినందించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, కంప్యూటర్ యుగం పోయి ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ యుగం వచ్చిందని, ప్రస్తుతం స్టార్ట్ ఆఫ్ యుగం కొనసాగుతుందని, డిగ్రీ, బీటెక్ చదివిన విద్యార్థులు అద్భుతమైన ఆవిష్కరణలు రూపొందిస్తున్నారని చెప్పారు. ఇన్నోవేషన్ కి ఆకాశమే హద్దుగా విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఏటా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. సిద్దిపేట విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఆవిష్కరణలు రూపొందించాలని సూచించారు. 10వ తరగతిలో జిల్లా టాప్ లో నిలవాలని, విద్యార్థులు టీవీ, సెల్ ఫోన్లు చూడొద్దని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఉపాధ్యాయులకు చాలా సమస్యలు ఉన్నాయని డీఏలు, రిటైర్మెంట్ డబ్బులు ఇవ్వడంలేదని, జిల్లా విద్యాధికారులు లేరని, పిఆర్సి ఇవ్వడంలేదని ఆరోపించారు.

### హాస్టల్ విద్యార్థులకు బెడ్స్..

సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి ప్రభుత్వ బీసీ వసతి గృహం విద్యార్థులకు రూ.6 లక్షల విలువ కలిగిన బెడ్స్ అందజేశారు. విద్యార్థులకు ఇచ్చిన హామీని హరీష్ రావు నిలబెట్టుకోవడం పట్ల విద్యార్థులు హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు హాస్టల్లో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

### కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన హరీష్‌రావు..

సిద్దిపేట జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించి మాట్లాడారు. సిద్దిపేట జిల్లా నుంచి 45 మంది బాసర త్రిబుల్ ఐటీకి ఎంపిక అయితే ఇందిరానగర్ స్కూల్ నుంచే 16 మంది విద్యార్థులు ఎంపిక అవడం అభినందనీయమన్నారు. విద్యార్థుల పట్టుదల, ఉపాధ్యాయుల కృషి తోనే పాఠశాలకు గుర్తింపు లభించిందని తాను సహకారం మాత్రమే అందించగలుగుతానని సాధించేది మాత్రం విద్యార్థులని గుర్తు చేశారు.

### రోడ్లపై చెత్తవేస్తే చర్యలు...

సిద్దిపేట పట్టణంలో విచ్చలవిడిగా చెత్తను రోడ్లపై పడవేస్తున్నారని ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మున్సిపల్ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. బ్లాక్ స్పాట్స్ గుర్తించి రోడ్లపై చెత్త వేయకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటి అనుమతులపై పారదర్శకంగా వ్యవహరించాలని, వారం రోజుల్లో పెండింగ్లో ఉన్న ఇంటి నెంబర్స్ దరఖాస్తులను పూర్తి చేయాలని సూచించారు. దక్షిణ భారతదేశంలోని సిద్దిపేట క్లీన్ అండ్ గ్రీన్ అండ్ సేఫ్ పట్టణంగా గుర్తింపు పొందాలని చెప్పారు. చెత్త సేకరణలో మార్పు జరగాలని, విచ్చలవిడిగా రోడ్లమీద చెత్త వేస్తున్నారని, వార్డుల వారీగా అవగాహన కల్పించాలని పచ్చదనం, పరిశుభ్రత సిద్దిపేటలో నిరంతరం కొనసాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల, వైస్ చైర్మన్ కనకరాజు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# భూ ఆక్రమణలపై ఉక్కుపాదం



- సీతారామపురం కాలనీలో పూర్తి స్థాయి సర్వే ద్వారా ఆక్రమణల గుర్తింపు
- పార్కులు, ప్రార్థన స్థలాలు, అంతర్గత రహదారుల కబ్జాలపై ఎమ్మెల్యే జీఎంఆర్ తీవ్ర ఆగ్రహం
- జిహెచ్ఎంసి, నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష
- త్వరితగతిన ఆక్రమణలు తొలగించాలని ఆదేశాలు

**పటాన్ చెరు, నవంబర్ 21,(సిరి న్యూస్):** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సీతారామపురం కాలనీ లో చోటు చేసుకుంటున్న భూమి ఆక్రమణల పై పూర్తి స్థాయి సర్వే నిర్వహించి, కబ్జాదారుల పై ఉక్కుపాదం మోపు తామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పటాన్ చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి, రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు దశాబ్దాల క్రితం పటాన్ చెరు డివిజన్ పరిధి లో ఏర్పాటు చేసిన సీతారామపురం కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా అంతర్గత రహదారులు, పార్కులు, ప్రార్థన స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని స్థానికులు ఫిర్యాదులు చేశారన్నారు. కాలనీని ఏర్పాటు చేసిన దెవలపర్లు ప్రభుత్వానికి రిజిస్టర్ చేయవలసిన రహదారులు, ప్రార్థన స్థలాలు, పార్కుల స్థలాలను సైతం బై నెంబర్లు వేసి రిజిస్ట్రేషన్లు చేస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. చివరకు కాలనీ సరిహద్దులలో గల చెరువులు, కాలువలను సైతం ఆక్రమించి ప్లాట్లు అభివృద్ధి చేస్తున్నారని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 1998వ సంవత్సరంలో మొదటి లేఔట్ తో ప్రారంభించి నేటి వరకు మూడు లేవుట్లుగా తయారు చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలకు ఇబ్బందులు తల ఎత్తే అవకాశాలు ఉన్నందున పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి ఆక్రమణల పై ఉక్కు పాదం మోపాలని అధికారులను ఆదేశించారు. కబ్జాలకు కారకులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని సూచించారు.ఈ సమావేశంలో ఎమ్మార్వో రంగారావు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, నీటి పారుదల శాఖ డిఈ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.







# మెదక్ జిల్లాలో రెచ్చిపోతున్న ఇసుకాసురులు!



## హల్దివాగు నుంచి ఇసుక తోడుతున్న అక్రమార్కులు

- ప్రతీరోజు వందల టిప్పర్లలో అక్రమ రవాణా
- నెలరోజుల్లో సుమారు రూ.15 కోట్ల దందా
- అనుమతి ఉందనే సాకుతో మాఫియా ఆగడాలు
- సర్కారు ఆదాయానికి భారీగా గండి
- అధిక లోడుతో ఇతర ప్రాంతాలకు తరలింపు
- మౌనం వహిస్తున్న కలెక్టర్, ఎస్పీ
- భారీ స్థాయిలో అధికారులకు ముడుపులు

(నిఘా విభాగం - సిరిన్యూస్) దోచుకున్నోడికి దోచుకున్నంత..అన్న చందంగా ఎటువంటి అనుమతి లేకుండా మెదక్ జిల్లాలో అక్రమ ఇసుక వ్యాపారం యాథేచ్చగా కొనసాతుంటే పట్టించుకున్న నాథుడే లేరు...ఎప్పటికప్పుడు సుడిగాలి పర్యటనలు చేస్తూ పరిపాలన గాడిలో పెట్టె జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కానీ ప్రశ్నగా మారింది. హైకోర్టు స్టే కొనసాగుతున్నా నిషేధిత హల్దీ వాగులోకి మట్టిదారులు వేసి జేసీబీల సహాయంతో ఇష్టారీతిగా ఇసుక తవ్వకాలు చేస్తూ ప్రతి రోజు దాదాపు వందకు పైగా టిప్పర్ల లోడ్ చేసి అక్రమంగా తరలిస్తున్నారు. ఓవర్ లోడ్ తో ప్రతి టిప్పర్ లో దాదాపు 45 టన్నులకు పైగా అక్రమ ఇసుకను అక్రమార్కులు తరలించుకుపోతున్నారు. ఈ ఇసుక హైదరాబాద్, ఇతర జిల్లాలతో పాటు పక్క రాష్ట్రానికి కూడా వెళ్తుందంటే హాల్దివాగు నుంచి ఏ స్థాయిలో రవాణా జరుగుందో అర్థం చేసుకోవచ్చు.

### నెల రోజుల్లో సుమారు రూ.15 కోట్ల దందా...

ప్రస్తుతం ఒక్క టన్ను ఇసుకకు మంచి డిమాండ్ ఉండటంతో ప్రతి రోజు తరలివెళ్తున్న అక్రమ ఇసుక విలువ రూ.50 లక్షల వరకు ఉంటుందని అంచనా. ఇలా నెలరోజులకు సుమారు రూ.15 కోట్ల దందా చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వ అభివృద్ధి పనుల పేరుతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికని చెబుతూ రేయింబవళ్ళు ఇసుక దోపిడీ నిరంతరం కొనసాగుతుందని స్థానికులు అంటున్నారు. అక్రమార్కులు రెవెన్యూ శాఖ అనుమతులు ఉన్నట్లు ప్రజలతో పాటు పోలీసు అధికారులను నమ్మించడంతో పోలీసులు కూడా హాల్దివాగు నుంచి వెళ్లే ఇసుకకు అనుముతులు ఉన్నాయని చెబుతున్నారు. కానీ రెవెన్యూ అధికారులు మాత్రం హల్దివాగు నుంచి వెళ్లే ఇసుకకు తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని చెబుతున్నారు. రెవిన్యూ, పోలీస్ శాఖల వివరణ ప్రకారం అక్రమార్కులు ప్రజలను, పోలీసులను, ప్రభుత్వాన్ని మోసం చేసే విధంగా ఉన్నాయి. ఇంకా పోలీసులు అనుమతులు ఉన్నాయనే అనుకున్నారు. కానీ రెవిన్యూ పరంగా ఎలాంటి అనుమతి లేకుండానే జిల్లా కేంద్రం పక్కనుండే ఇసుక రవాణా జరుగుతుంది. ప్రతి నిత్యం జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటన జరిగినా తమదృష్టికి తీసుకురావాలని జిల్లా ఎస్పీతో పాటు కలెక్టర్ ప్రతి సందర్భంలో చెపుతారు. మరి ఈ అక్రమ ఇసుక సంగతి అధికారులకు తెలియకుండానే జరుగుతుందా అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. అంతే కాకుండా ప్రతి రోజు ఒక నాయకుడికి ఐదు నుండి ఆరు లక్షల వరకు చెల్లించాలట. అంతేకాదు పోలీస్, రెవెన్యూ అధికారులకు కూడా భారీగా ముడుపులు ముడుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో కలెక్టర్ వెంటనే స్పందించి కోర్టు ఆదేశాలు బేఖాతారు చేయకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు. ఇలావుండగా గుడి, బడుల నిర్మాణాల పేర్లు చెప్పుకుంటూ కూడా ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు తెలుకున్న మెదక్ సీఎస్ఐ చర్చి అయ్యగారు స్పందిస్తూ తమ గుడి పేరు చెప్పుకొని ఇసుక తరలిస్తున్న వారిని ఉపేక్షించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ ఇసుక తరలింపుపై ప్రతి ఒక్కరూ అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### రాత్రి వేళ లారీల్లో అక్రమ రవాణా..

ఈ ఇసుక అక్రమ దందాకు కొందరు ప్రభుత్వ అధికారుల, నాయకుల అండదండలున్నాయనే విమర్శలు వస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణాను, వారి ఆగడాలతో జరుగుతున్న ప్రమాదాలను నియంత్రించాల్సిన పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. నిత్యం అన్ని రహదారులపై పోలీసులు గస్తీ తిరుగుతుండటం, మరో వైపున రెవెన్యూ, మైనింగ్ అధికారుల తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ ఈ అక్రమ ఇసుక దందా ఎలా కొనసాగుతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ ఇసుక డంపుల నుంచి దూర ప్రాంతాలకు రాత్రి వేళ లారీల్లో తరలిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కొందరు ప్రజాప్రతినిధులు ఇసుక దందాకు పూర్తి మద్దతు ఇస్తుండటంతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ చట్టాలను, ఆదేశాలను అమలు చేయాల్సిన అధికారులు కొందరు అక్రమార్కులతో చేతులు కలపడంతో ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోయిందనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

### అనుమతి ఇవ్వలేదు... లక్ష్మణ్, మెదక్ తహసీల్దార్

హల్దివాగు నుండి ఇసుక తీయడానికి రెవెన్యూ శాఖ నుండి అధికారిక అనుమతి ఇవ్వలేదు. ఓరల్‌గా మాత్రమే ప్రభుత్వ నిర్మాణాలు, రోడ్లు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇసుకను తీస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ అనుమతి కోరారు.

### కేసులు నమోదు చేస్తున్నాం... ప్రసన్నకుమార్, మెదక్ డీఎస్పీ

అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను ఇటీవల పట్టుకున్నాం. ఎవరైనా సరే అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. తహసీల్దార్ అనుమతి ప్రకారమే చర్చి వద్ద, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక రవాణా చేస్తున్నారు. అనుమతి లేకుండా ఉంటే కచ్చితంగా కేసులు నమోదు చేస్తాం.

### అక్రమ ఇసుక రవాణాను తక్షణమే నిలిపివేయాలి... కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే పద్మ

మెదక్ నియోజవర్గంలో వివిధ ప్రాంతాల నుండి మెదక్ మండలం సంగాయిగూడ తండా హల్దీ వాగు నుండి గత నెల రోజులుగా రాత్రి, పగలు హిటాచి సహాయంతో టిప్పర్ల ద్వారా హైదరాబాదు, జహీరాబాద్, బీదర్ నగరాలకు ఇసుక అక్రమంగా తరలించి అమ్ముకుంటున్నారని, వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి ,మెదక్ పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల అండదండలతో మెదక్ ప్రాంతం నుండి హైదరాబాద్, జహీరాబాద్, బీదర్ నగరాలకు సంగాయిగూడ తండా హల్దీ వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని అన్నారు. పోలీసులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుల పైన కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు కానీ అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై పోలీసులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు దొరకని ఇసుక అక్రమంగా హైదరాబాద్కు ఎలా తరలిస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే అక్రమంగా ఇసుక దందా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు. పోలీసులు శుక్రవారం పాత ఎస్పీ కార్యాలయం దగ్గర వెహికిలు చెకింగ్ నిర్వహించారు, సాధారణ ప్రయాణికుల కార్ లు , ద్విచక్ర వాహనాలు ఆపారు కానీ ఇసుక తరలిస్తున్న టిప్పర్లను మాత్రం ఆపలేదని అన్నారు. మెదక్ నుండి ఇలా అక్రమంగా ఇసుక తరలిపోతే మెదక్ ప్రాంత ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ఈ విషయంలో వెంటనే మెదక్ ఎస్పీ ,కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు విశ్వం, భీమరి.కిషోర్ ఆర్కే.శ్రీనివాస్, మాయ.మల్లేశం, మెదక్ మండల మాజీ వైస్ ఎంపీపీ మార్గం. ఆంజనేయులు, నాయకులు కొత్తపల్లి కిష్టయ్య,గట్టయ్య, యాదగిరి, లింగా రెడ్డి, ప్రభాకర్, జుబెర్ అహ్మద్, మేకల సాయిలు,యామి రెడ్డి,సాప. సాయిలు, స్వామి నాయక్, రంజిత్, లడ్డు, చంద్ పాషా తదితరులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదాలను నివారించాలి

- ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్, నవంబర్ 21(సిరిన్యూస్) :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల అమూల్యమైన ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం జరుగుతున్న సందర్భంలో రహదారి భద్రతపై ప్రతి ఒక్కరూ మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్ పి శ్రీనివాస్ రావు లు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలలో గణనీయమైన తగ్గుదల సాధ్యమని తెలిపారు. ప్రమాదాలకు ప్రధాన కారణాలుమద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ లేదా మెసేజ్‌లు టైప్ చేస్తూ డ్రైవింగ్ చేయొద్దని పేర్కొన్నారు. అతివేగం, ఓవర్‌టేకింగ్ దుర్వినియోగం, సిగ్నల్ జంపింగ్, ఓవర్‌లోడింగ్, హెల్మెట్/సీట్‌బెల్ట్ ఉపయోగించకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణంగా సూచించారు.అలసట, నిద్రమత్తు, పొగమంచు, రోడ్డుపై కనిపించే దూరం తగ్గడం వంటి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయవద్దన్నారు.డ్రైవర్లు తప్పనిసరి పాటించాల్సిన జాగ్రత్తలుమద్యం, మత్తు పదార్థాలు తీసుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనం నడపకూడదు అని వివరించారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించరాదన్నారు. ద్విచక్రవాహన దారులు ఐ ఎస్ ఐ మార్కు హెల్మెట్, కారు ప్రయాణికులు ముందూ వెనుకా సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. చలికాలంలో పొగమంచు ఎక్కువగా ఉన్నప్పుడు హెడ్లైట్లు, ఫాగ్ లైట్లు ఆన్‌లో ఉంచి, వాహనాల మధ్య సురక్షిత దూరం పాటించాలన్నారు. పాదచారులు, ప్రయాణికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలురోడ్డు దాటేటప్పుడు జెబ్రా క్రాసింగ్, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్, సబ్‌వేలు ఉండే చోట్లే దాటాలనీ,ఒక్కసారి రెండు వైపులా చూసి, పరుగులు పెట్టకుండా నెమ్మదిగా దాటాలన్నారు. బ్లాక్‌స్పాట్లను గుర్తించి తగిన సంకేత బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్ ఏర్పాటు చేయడం, రోడ్డు భద్రతా కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ స్కూళ్లు, కాలేజీలలో రోడ్డు భద్రతా క్లబ్‌లు, అవగాహన సభల ద్వారా విద్యార్థుల్లో చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచాలన్నారు. ప్రతి ప్రయాణం ముందు వాహనాన్ని సరిచూసుకోవడం, నిబంధనలు పాటించడం ద్వారా తాము, తమ కుటుంబాలు సురక్షితంగా ఉండగలరని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వం, పోలీసు శాఖ, రోడ్డు రవాణా శాఖ చేస్తున్న చర్యలకు ప్రజలు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య,జిల్లా వైద్య అధికారి శ్రీరామ్,పోలీస్,అధికారులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

యువత,విద్యార్థులు సహా ప్రతీ ఒక్కరి భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కావాలంటే మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో శుక్రవారం డ్రగ్స్ నిర్మూలన అధికారులు పోలీసు సిబ్బందితో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావులు సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రస్తుతం డ్రగ్స్, మత్తు పదార్థాల వాడకం పెరిగిపోతూ, మహమ్మారి లా సమాజాన్ని , యువతను చెడు మార్గం వైపు నడిపిస్తుందన్నారు. వీటిని అలవాటు చేసుకోవడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు కలుగుతాయనీ,అనేక సందర్భాల్లో మానసిక, శారీరక, సామాజిక పరమైన సమస్యలకు లోను కావాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బానిసగా మారడం వల్ల వారి కుటుంబాలు, దేశ సమాజం ప్రభావితం అవుతుందనీ తెలిపారు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల:ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాలు చూపుతాయనీనేర ప్రవర్తన,తో భవిష్యత్తు అవకాశాలను కోల్పోవాల్సి వస్తుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వృత్తి పరంగా, వ్యక్తిగతంగా, ఆరోగ్యంగా అభివృద్ధి చెందాలంటే మంచి అలవాట్లు అలవర్చుకుని, చెడు వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్స్ నిర్మూలన అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, పాల్గొన్నారు.





# ప్రమాదకరంగా దూసుకొస్తున్న టిప్పర్లు

- అనుమతులు ఉన్నాయి సరే.. ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ ఏది..
- ట్రాఫిక్ నిబంధనలు లేవు, హెచ్చరికల బోర్డులు ఏవీ
- రాతపూర్వకంగా రాసి ఇస్తేనే చర్యలంటున్న అధికారులు

**గజ్వేల్ నవంబర్ 21 (సిరి న్యూస్)** అనుమతులు ఉన్నాయి సరే మా ప్రాణాలకు విలువ లేదా అంటూ మర్కుక్ మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు రైతులు పండించిన వరి ధాన్యం మరో వైపు గంటల తరబడి నిరంతరాయంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లు. యాజమాన్యాన్ని హెచ్చరించే వారు కరువు అయ్యారు అంటూ మార్కుక్ మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మర్కుక్ మండలం వరుదరాజ్ పూర్ గ్రామ శివారులోని ఓ రైతు అనుమతులతో తన పొలాన్ని చదును చేసుకుంటున్నాడు. కాగా పగలు రాత్రి తేడా లేకుండా ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తూ మట్టిని మండలాన్ని దాటిస్తున్నారు. సంబంధిత అధికారులను సంప్రదించిన రాతపూర్వకంగా రాసి ఇస్తేనే చర్యలు తీసుకుంటామంటూ వెల్లడి ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితులలో మండల ప్రజలు ఉన్నారు. దాదాపు మూడు మండలాలను దాటి వెళుతున్న చర్యలు లేని పరిస్థితి మండలంలో కొనసాగుతుందని వెల్లడించిన మండల ప్రజలు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవలసినదిగా అనుమతి ఉన్నంత మాత్రాన ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా మట్టి రవాణా చేయవలసినదిగా మండల ప్రజలు కోరుకుంటున్నారు

# శబరిగిరికి వెళ్దామా స్వామి!

- మాల ధారణం నియమాల తోరణం
- భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాముల ప్రయాణం
- నియమ నిష్ఠలతో పూజలు
- దీక్ష సన్నిధానాలలో కొనసాగుతున్న అభిషేకాలు, పడిపూజలు





**(సిరి న్యూస్, గుమ్మడిదల)** ఆధ్యాత్మిక దీక్షల కాలం కొనసాగుతుంది. కార్తీక పౌర్ణమి ప్రారంభం కావడంతో అయ్యప్ప స్వాములు భారీగా అయ్యప్ప దీక్షలు తీసుకుంటున్నారు. అయ్యప్ప దీక్ష నియంత్రణాత్మక, ఆధ్యాత్మిక సోపానంగా భావిస్తారు. కఠినమైన నియమ నిష్ఠలతో స్వాములు దీక్షలను కొనసాగిస్తా రు. 41 రోజుల పాటు అయ్యప్ప మాల ధారణ చేసే స్వాములు కటోర నియమాలతో దీక్షను కొనసాగిస్తున్నారు. దీక్ష స్వాముల పై సిరి న్యూస్ అభిప్రాయాలు. గుమ్మడిదల మండల పారిశ్రా మిక వాడ ప్రాంతంలో అయ్యప్ప స్వామి దీక్షలు కొనసాగుతున్నాయి. మండలంలోని బొంతపల్లి అన్నారు అయ్యప్పస్వామి ఆలయాలలో స్వాములు మాలాధారణతో నిత్య పూజలు కొనసాగిస్తున్నారు. ఉదయం సాయంత్రం సమయంలో ఆలయాల వద్ద స్వాము లతో పూజా కార్యక్రమాలతో పాటు భజన కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు. ఆలయాల వద్ద స్వాములకు మధ్యాహ్నం సమయంలో బిక్షతోపాటు రాత్రి సమయంలో అల్పారాలను అందిస్తున్నారు. అదేవిధం గా గ్రామాలలో స్వాములు ఏర్పాటు చేసుకున్న సన్నిధానాల వద్ద పూజలతో పాటు అభిషేకాలను, పడిపూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రతి జీవిలోనూ దైవాంశ ఉందన్న పుణ్యభూమిది అందుకే ప్రతి వ్యక్తి దైవంశ సంభూతుడే పవిత్ర మాలధారణతో ఆ భావాన్ని నిండుగా నింపుకోవాలి అప్పుడే మాలాధారణకు స్వార్ధకత చేరుతుంది కేవలం మాలాధారణ సమయంలో మాత్రమే దైవాంశ సంభూతుడి నన్న భావన పరిమితం చేయకుండా జీవితమంతా అదే భావంతో సాగాలి నిగ్రహ శక్తితో అచంచల భక్తి ప్రవర్తలతో నియమ నిష్టలతో మనసా వాచా కర్మణా బ్రహ్మచర్యం ఆచరించి అయ్యప్ప దీక్ష చేపడితే సంపూర్ణ ఆయురారోగ్య ఐశ్వర్యాలను ఆ శబరిగిరీసుడు అందజేస్తాడని భక్తుల ప్రగాఢ విశ్వాసం

### మాల ధారణ నియమాల తోరణం

దీక్షా సమయంలో అధిక ప్రసంగాలు చేయడం రాజకీయాలు చర్చించడం ఎదుటి వారిని నొప్పించేలా మాట్లాడం వంటి పనులు చేయరాదు. శరీర పోషణకు స్వీకరించే ఆహారం పగటిపూట మాత్రమే బిక్ష రూపంలో తీసుకోవాలి. రాత్రి సమయంలో స్వామి వారికి నైవేద్యం పెట్టిన పండ్లను ప్రసాదంగా స్వీకరించాలి. ప్రతిరోజు ఉదయం పూజ అయిన తర్వాత శబరిమలై అయ్యప్పకు వినిపించేటట్లు శరణు ఘోష చెప్పాలి. రాత్రి పూజా తర్వాత భజన పాటలు పాడాలి.

### పదునెట్టంబడి అంటే 18 మెట్లు అని అర్ధం

పదు నెట్టాంబడి అంటే 18 మెట్లు అని అర్ధం. ఈ మెట్టలో ఎంతో మహత్యం ఉంటుంది. కామం, క్రోదం, లోబం, మదం, మత మాత్సర్యం, మోహం, దర్పం, అహంకారం, వీక్షణ శక్తి, వినికిడి శక్తి, ఆగ్రహణశక్తి, రుచి చూపే శక్తి, స్పర్శ శక్తి, తత్వ గుణాలు, తమో గుణం, రుజోగుణం, విద్య, అవిద్య ఇలా అష్టాదశ శక్తులు అయ్యప్ప ఆలయం ముందు మెట్లపై నిష్టమై ఉన్నాయని గురు స్వాములు చెప్తుంటారు. ఆ మెట్లలో 18 రకాల శక్తులు ఉండడం వల్ల 18 సార్లు యాత్ర చేస్తే జన్మ స్వార్ధకమని భక్తుల ప్రగాఢ విశ్వాసం.



### ప్రశాంతత జీవితానికి దారి సత్యనారాయణ, గురుస్వామి

ప్రశాంతత జీవితానికి మాలాధారణతో దారి కనిపిస్తుంది. అయ్యప్పకు మొదట వెళ్లినప్పుడే ఏదో తెలియని సంతృప్తి కలిగింది. ఆనాటి నుండి జీవితం సాఫీగా సాగుతుంది. ఆర్థిక అభివృద్ధి చక్కగా సాగుతుంది. నియమ నిబంధ నలు జీవితాన్ని సన్మార్గంలో నడిపిస్తాయి. మోక్షమార్గానికి అయ్యప్ప 18 మెట్లు మన జీవితానికి కొత్త దారిని చూపుతాయి. అయ్యప్ప దీక్ష ఆరో గ్యాన్ని ఇస్తుంది. ఆధ్యాత్మిక ఆనందమే కాకుండా ఎన్నో బాధలైనా ఓర్చుకునే శక్తి దీక్ష వల్ల కలుగుతుంది. మానసిక ఉల్లాసం ఏదైనా సాధిస్తా అన్న మనోధైర్యం కూడా వస్తుంది.



### మణికంఠుడి దీక్ష వల్ల తృప్తికరమైన జీవితం : మురళి మనోహర్ రావు, గురుస్వామి

మణికంఠుడి ధారణ వల్ల తృప్తికరమైన జీవితం కలుగుతుంది. ఈర్ష ద్వేషాలు తొలగిపోతాయి. మానసిక ప్రశాంతతతో జీవనం సాగించవచ్చు. క్రమశిక్షణ గలిగిన వ్యక్తులుగా సమాజంలో గుర్తింపు లభిస్తుంది. జీవితంలో స్థిరంగా ఉండాలని శక్తి పెరుగుతుంది. సమయపాలన ఆత్మవిశ్వాసం కలుగుతుంది. దీక్షలో నియమాలు జీవితంలోనూ ఉపయోగపడతాయి.



### భగవంతుడి కృప అవసరం : మల్లేష్ స్వామి

క్రమశిక్షణతో కూడిన జీవితం కొనసాగించాలంటే భగవంతుడు కృప అవసరం దానికి చక్కని మార్గం మాలాధారణ చేయడం. అయ్యప్పని కొలిస్తే అనుకున్న ప్రతి కోరిక నెరవేరుతుంది. చక్కని ఆరోగ్యంతో జీవిస్తాం. అయ్యప్ప దీక్ష మనిషిని మార్గంలో నడిపిస్తుంది. అయ్యప్ప పూజా సమయంలో ఆత్మానందం కలుగుతుంది.



# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి



▪ ఎంఈఓ వెంకటస్వామి

మనోహరాబాద్, నవంబర్ 21. సిరి న్యూస్): ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని ఎంఈఓ వెంకటస్వామి తెలిపారు. శుక్రవారం ఆయన మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన బోధన అందే విధంగా ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యేటట్లు బోధన చేపట్టాలని తెలిపారు. బడీడు, బడి బయట ఉన్న పిల్లలను బడులలో చేర్పించడానికి శ్రీకారం చుడుతామని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా మండల కేంద్రమైన మనోహరాబాద్, మండలంలోని కాళ్లకల్ ఉన్నత పాఠశాలలలో హెచ్ఎంగా విధులు నిర్వహించి తిరిగి మనోహరాబాద్ ఉన్నత పాఠశాలకు హెచ్ఎం గా నియమితులై 20 రోజుల్లోనే ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందని వెంకటస్వామి తెలిపారు. మనోహరాబాద్ ఉన్నత పాఠశాలలో 2017 నుండి 2023 వరకు, కాళ్లకల్ ఉన్నత పాఠశాలలో 2023 నుండి 2024 వరకు హెచ్ఎం గా బాధ్యతలు చేపట్టి 2024లో స్టేట్ అకాడమిక్ మానిటరింగ్ అధికారిగా నేటి వరకు బాధితులు చేపట్టానని ఆయన తెలిపారు. తిరిగి నవంబర్ 1న మనోహరాబాద్ ఉన్నత పాఠశాలకు హెచ్ఎం గా వచ్చిన ఆయనకు 20 రోజుల్లోనే జిల్లా విద్యాధికారులు మండల ఎంఈఓ గా బాధ్యతలు అప్పగించారు. దీంతో మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు ఆయనను మర్యాదపూర్వక కలిసి సన్మానాలు చేసి అభినందనలు తెలిపారు.

# మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

• విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎంఈఓ బుచ్చ నాయక్



శివంపేట్ నవంబర్ 21 ( సిరి న్యూస్): శివంపేట మండల కేంద్రంలో జన విజ్ఞాన వేదిక తెలంగాణ వారి ఆధ్వర్యంలో శివంపేట మండలం లోని ఉన్నత పాఠశాల లో మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. చెకుముకి పోటీలకు ఇన్చార్జిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోమారం సైన్సు ఉపాధ్యాయులు బొజ్జ చంద్రశేఖర్ ఇన్చార్జిగా వ్యవహరించారు. చెకుముకి పోటీలో తెలుగు మీడియం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రత్నాపూర్ విద్యార్థులు అనుష, పల్లవి, రిషిక ,ప్రథమ స్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెంది విద్యార్థులు శ్రీనివాస్, శ్రీవాణి. నిలిచారు. ఆంగ్లం మీడియం విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్న గొట్టుముక్క విద్యార్థులు శ్రీనిధి, సంయుక్త, వివేక్, ప్రథమస్థానంలో నిలిచారు. ద్వితీయ స్థానంలో గోమారం విద్యార్థులు దీపక్, జ్యోత్స్న, హారిక లు ద్వితీయ స్థానంలో నిలిచారు. మండల స్థాయి చెక్కు ముకి పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాధికారి బుచ్చ నాయక్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బుచ్చా నాయక్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో కూడా గెలుపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# క్రీడాలతోనే ఆత్మవిశ్వాసం

మెదక్ నవంబర్ 21(సిరిన్యూస్) : చదువుతో పాటు క్రీడలు ఆత్మ విశ్వాసంతో పాటు శారీరకంగా తొడ్పాడుతుయని మెదక్ డి ఎస్పీ ప్రసన్న కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఖేలో ఇండియా అస్మిత లీగ్ బాలికల అండర్ 14 మరియు 16 మెదక్ జిల్లా స్థాయి పోటీలు అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక అథ్లెటిక్స్ స్టేడియం మెదక్ నందు ఉదయము 10 గంటలకు రన్స్ త్రో జంప్ మూడువిభాగాల్లో పోటీలు మొదలయ్యాయన్నారు. సుమారుగా జిల్లా నలుమూల నుండి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.ఎస్.పి ప్రసన్న కుమార్ క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత లక్ష్యానికి చేరుకోవాలని మానసికంగా శారీరకంగా క్రీడలు ఎంతో తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్టేట్ అబ్జర్వర్ గా నాగరాజు పాల్గొన్నారు.హవేలీ ఘన్పూర్ హెడ్మాస్టర్ కరుణాకర్ స్పోర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు జుబేర్ అహ్మద్, క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి మహేందర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి మరియు పీడీలు శ్వేత సరోజ సత్యనారాయణ రవి పూర్వ క్రీడాకారులు మెదక్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# సృజనాత్మకత విజ్ఞాన విద్యతోనే సాధ్యం

▪ మండల విద్యాధికారి సుజాత



టేక్మాల్ నవంబర్ 21 (సిరి న్యూస్) : అగస్త్య అంతర్జాతీయ ఫౌండేషన్, కాగ్నిజెంట్ ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో, తెలంగాణ మోడల్ స్కూల్ లో శంకరంపేట్-(ఎ) రేగోడ్, టేక్మాల్, అల్లాదుర్గ్, పాపన్నపేట్ మండలాలకు చెందిన ఉపాధ్యాయుల కోసం రెండు రోజుల విజ్ఞాన శాస్త్ర లెర్నింగ్ వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సుజాత పాల్గొన్నారు. ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి సుజాత మాట్లాడుతూ, ఈ శిక్షణా కార్యక్రమం ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉండి, వారి ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, విజ్ఞాన శాస్త్ర దృక్పథం పెంపొందుతుందని తెలిపారు, అంతేకాక, అగస్త్య వర్చువల్ స్కూల్ కార్యక్రమంపై కూడా ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకరి సాయిలు, అగస్త్య అంతర్జాతీయ ఫౌండేషన్ రీజినల్ మేనేజర్ బాలరామ్ ఏరియా లీడ్ శ్రీదేవి, అలాగే అగస్త్య ప్రతినిధులైన సంగమేశ్, శ్రీకాంత్, వెంకటేశం, దిగంబర్, వీరేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాధికారి ఆకస్మిక తనిఖీ



తూప్రాన్ నవంబర్ 21 సిరి న్యూస్) : తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేసిన విద్య అధికారిని శుక్రవారం జిల్లా నూతన విద్యాధికారి గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి A.విజయ తూప్రాన్ లోని జిల్లా పరిషత్ పాఠశాల బాలుర ను సందర్శించి పాఠశాల లో జరుగుతున్న ప్రాథమిక పాఠశాల స్థాయి కాంప్లెక్స్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు 100 రోజుల ప్రణాళిక టి ఎస్ జి.పిల్లల కోసం ఎఫ్ ఎల్ ఎన్ రెడీ కార్యక్రమం మిడ్ లైన్ పరీక్ష మరియు ఎఫ్ ఎల్ ఎస్ కార్యక్రమం గురించి సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో ఎం ఈ ఓ శ్రీ పర్వతి సత్యనారాయణ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్స్ గాంధీ యాదగిరి ప్రకాష్ గార్లు పాల్గొన్నారు అదేవిధంగా.జెడ్ పి హెచ్ ఎస్. బాలుర ఉన్నత పాఠశాలలో టెన్త్ క్లాస్ స్పెషల్ క్లాస్ నీ సందర్శించడం జరిగింది..

# విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఉపాధ్యాయుడికి అవార్డు



ఝరాసంగం నవంబర్ 21 సిరి న్యూస్): సంగారెడ్డి జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఈ నెల 18 ప్రారంభమై మూడు రోజుల పాటు నారాయణఖేడ్ లో కొనసాగి నేటితో ముగించడంతో ఉపాధ్యాయ విభాగంలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన ఝరాసంగం మండల పరిధిలోని క్రిష్ణాపూర్ పాఠశాల ఉపాధ్యాయుడు యం.సురేష్ కు జిల్లా స్థాయిలో అవార్డు అందుకున్నారు.అవార్డును నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, పట్టభద్రుల ఎం ఎల్ సి అంజిరెడ్డి, జ్ఞాపికను ప్రశంసా పత్రంను అందజేశారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమాహారతి,విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు ,డి.ఎస్.పి తదితరులు ఉన్నారు.

# సొసైటీ చైర్మన్ గా యశ్వంత్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



- చైర్మన్ ను ఘనంగా సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

**టేక్మాల్ నవంబర్ 21 (సిరి న్యూస్) :** టేక్మాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా యశ్వంత్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా మండలంలో ప్రధాన రాజకీయ పార్టీలో నెలకొన్న వివాదం కారణంగా చైర్మన్ పదవి తమదంటే తమదంటూ అనుకొని రెండు వర్గాలు రెండు చైర్మన్ లుగా ఎన్నుకున్నారు. తప్పుడు నివేదికలను సమర్పించి తమను దోషిగా పరిగణిస్తున్నారంటూ హైకోర్టులో యశ్వంత్ రెడ్డి వేసిన పిటిషన్ ను స్వీకరించి చైర్మన్ యశ్వంత్ రెడ్డి యే చైర్మన్ గా కొన సాగుతారని హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ మేరకు తిరిగి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ యస్వంత్ రెడ్డి మాట్లాడుతూ..రైతు సహకార సంఘాన్ని రాజకీయ రంగుతో ముక్కలు చేయకుండా అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని అందుకు మండల రైతులందరి సహకారంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తానన్నారు. రెండు పార్టీల వివాదం కారణంగా సొసైటీ నష్టాల ఊబిలో చిక్కుకుందని దాన్ని తిరిగి లాభాల బాటలోకి తెచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. తనపై నమ్మకం ఉంచి రైతులందరూ సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ను యశ్వంత్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు డైరెక్టర్లు రైతులు పూల మాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల రైతులు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప,నాయకులు కమ్మరి సిద్దయ్య,యంఏ సలీం, నాయికోటీ భాస్కర్, నారాయణ, గోవిందా చారి, మహేందర్, గోవర్ధన్, శ్రీనివాస్ ముక్తార్, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సంక్షేమానికి, అభివృద్ధికి కట్టుబడి ఉంటుంది

- మాజీ జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి




**నార్సింగి, నవంబర్ 21 (సిరి న్యూస్) :** మండలంలో పలు అభివృద్ధి పనులకు కోటి రూపాయలు మంజూరు చేసినందుకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మండలం నుంచి అనారోగ్యానికి గురై చికిత్స పొంది సీఎం సహాయ నిధి చెక్కులు పొందిన పది మంది లబ్ధిదారులకు రెండు లక్షల ఎనభై వేల రూపాయల చెక్కులను బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణా రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ, పార్టీ నాయకులు అధికారంలో ఉన్నా ప్రతిపక్షం లో ఉన్నా రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అన్నారు. అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మండల పరిధి లోని నర్సంపల్లీ ప్రభుత్వ పాఠశాల అభివృధి కోసం ముప్పై లక్షలు, చిన్న తాండా రోడ్డు నిర్మాణం కోసం డెబ్బై లక్షలు మంజూరు చేయించారని, సీఎం సహాయ నిధి నుంచి పది మందికి చెక్కులు మంజూరు అయ్యేలా కృషి చేశారని నిధులు మంజూరు కు కృషి చేసిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైలారం బాబు, మాజీ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, పార్టీ పెద్ద తాండా అధ్యక్షుడు భాషా నాయక్, మాజీ సర్పంచ్ ఛత్రియా నాయక్, మాజీ వార్డు సభ్యుడు జీవన్ కుమార్, నాయకులు ఓం ప్రకాష్ యాదవ్, నర్సింగ్ రావు, సుదీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ డిఈఓగా విజయ బాధ్యతల స్వీకరణ



- జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన డీఈఓ

**మెదక్ ప్రతినిది:నవంబర్ 21(సిరి న్యూస్) :** మెదక్ జిల్లా విద్యా శాఖ అధికారి (డిఈఓ )గా విజయ శుక్రవారం బాధ్యతల చేపట్టారు.డిఈఓ కార్యాలయంలోనే ఎడి గా పనిచేస్తున్న విజయకు పూర్తి బాధ్యతలు ఇస్తూ ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఎస్సిఈఆర్టి ప్రొఫెసర్ గా ఉన్న రాధాకిషన్ ఇంచార్జ్ డిఈఓ గా, డైట్ ప్రిన్సిపాల్ గా 22నెలలపాటు పనిచేసి సెలవు పై వెళ్లడంతో ఏడి విజయకు డిఈఓ తో పాటు డైట్ ప్రిన్సిపాల్ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా డిఈఓ విజయ జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పదో తరగతి ఫలితాల్లో మెదక్ జిల్లా టాప్ స్థాయి లో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించినట్లు డిఈఓ విజయ తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా సైన్స్ అధికారి చిలుముల రాజిరెడ్డి, సమగ్ర శిక్ష అధికారులు రాజు, నవీన్, వయోజన విద్యా సమన్వయ కర్త మురళి ఉన్నారు.

# మండలానికి నిధులు మంజూరు

**నర్సాపూర్ నవంబర్ (21 సిరి న్యూస్) :** నర్సాపూర్ మండల లో షెడ్యూలు తెగల నివాసాలను కలుపుకుంటూ రెండు BT రోడ్లను నిర్మించడానికి కోటి 60 లక్షల నిధులను మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ నుండి అధికారిక ప్రభుత్వ ఉత్తర్వు (GO. No. 265) జారీ అయిందని ఎమ్మెల్యే సునీతా రెడ్డి తెలిపారు నర్సాపూర్ మండలంలో గోడగుట్ట తండా నుండి జెడ్పి వరకు, అలుగు తండా నుండి ఇబ్రహీంబాద్ జడ్పి రోడ్డుకు నిధులు మంజూరు చేశారని ఆమె తెలిపారు ఈ పా పనిని గిరిజన సంక్షేమం ఇంజనీరింగ్ విభాగం నిర్వహిస్తుందని తెలిపారు

# విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి
- రంగోలి, వ్యాసరచన పోటిల్లో సరస్వతి కాన్వెంట్ విద్యార్థుల ప్రతిభ



**మెదక్ ప్రతినిధి:నవంబర్ 21(సిరి న్యూస్) :** విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి తెలిపారు. జిల్లా గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జిల్లా గ్రంథాలయం లో శుక్రవారం వ్యాసరచన, రంగోలి పోటీలు నిర్వహించగా పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుహాసిని రెడ్డి మాట్లాడుతూ చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని తల్లితండ్రులకు, స్కూల్ కి పేరు ప్రతిష్టలు తీసురావాలన్నారు. ఈ సందర్బంగా వ్యాసరచన, రంగోలి పోటిల్లో ప్రతిభ కనబరిచిన సరస్వతి కాన్వెంట్ విద్యార్థులు రితిక, మనోగ్య లకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో డిఈఓ విజయలక్ష్మి, రిటైర్డ్ ఎంఈఓ నాగభూషణం, జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజిరెడ్డి, లైబ్రరీ సిబ్బంది నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చడం పట్ల స్కూల్ డైరెక్టర్ కర్నె దత్, ప్రిన్సిపాల్ సుమిత్ర ప్రభాకర్, శ్రీవిద్య లతో పాటు స్కూల్ టీచర్లు వారిని అభినందించారు.

# వాలీబాల్ క్రీడాకారులు ఎంపిక



**చేగుంట నవంబర్ 21 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ ఎంపికలో 80 మంది బాలికలు 150 బాలురు వరకు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా వాలీబాల్ ప్రధాన కార్యదర్శి రవీందర్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ అల్లి నరేష్ జి సంజీవ్ మహి మహేందర్ కరుణ ఇర్ఫాన్ డాక్టర్ సుందర్ సింగ్ ప్రభాకర్ పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 29 నుండి వచ్చేనెల రెండవ తారీకు వరకు రాజన్న సిరిసిల్ల రాజన్న స్టేడియం గ్రౌండ్లో నిర్వహించబడతాయని అయిత పరంజ్యోతి తెలిపారు..



ఇందిరమ్మ చీరలు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నర్సాపూర్ పట్టణంలోని శ్రీ సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం ఉంటుదని ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి వస్తున్నారని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

**నర్సాపూర్ (సిరి న్యూస్):**

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# సీనియర్ జర్నలిస్టు గిరి ప్రసాద్ సంస్మరణ సభ



**అమీన్ పూర్, నవంబర్ 21, (సిరిన్యూస్) :** ఇటీవల గుండెపోటుతో మరణించిన సీనియర్ జర్నలిస్ట్ గిరిప్రసాద్ సంస్మరణ సభ రామచంద్రాపురం లోని లక్ష్మి గార్డెన్ లో పటాన్చెరువు నియోజకవర్గ జర్నలిస్టు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీలకు చెందిన పలువురు రాజకీయ నాయకులు, అధికారులు, నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులు, జిల్లా స్టాపర్లు గిరి ప్రసాద్ మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ గిరిప్రసాద్ తో నాకు 20 ఏళ్ల అనుబంధం ఉన్నదని , తను ఎప్పుడు ఏ బాధ ఉన్న తన ముఖంలో కనిపించకుండ చిరునవ్వుతో పలకరించేవాడని , జర్నలిస్టు వృత్తిలో అలాంటి వారు అరుదుగా ఉంటారని అన్నారు.జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి మాట్లాడుతూ జర్నలిజం అంటే కత్తి మీద సాము లాంటి పని అని, జర్నలిస్టులకు అనేకనేక ఒత్తిడీలు, బెదిరింపులు ఉంటాయని అన్నిటినీ అధిగమించి అందరి మనుషులను గెలుచుకున్న గిరి గొప్ప మనస్తత్వం కలవారని అన్నారు. డీ ఎస్ పి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో పోలీసుల వృత్తి, జర్నలిస్టుల వృత్తి ఒకటేనని తమ ఆరోగ్యాలను లెక్కచేయకుండా కవరేజ్ కోసం ఉరుకులు పరుగులు పెడుతుంటారని ఎప్పుడు తింటారో తెలియదన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు సమాజం కోసమే కాకుండా తమ తమ ఆరోగ్యాలను కూడా చూసుకోవాలని, అప్పుడే తన కుటుంబం కూడా మంచిగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక జర్నలిస్టు తమ ఆరోగ్యం కోసం పట్టించుకోని రోజులో ఒక గంట అయినా ఎక్ససైజ్ లాంటివి చేసి ఫిట్నెస్ గా ఉండాలని అన్నారు. పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ గిరి ప్రసాద్ తో 20 సంవత్సరాల అనుబంధాన్ని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తక్కువ వయస్సులోని హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోవడం చాలా కలించి వేసిందని అన్నారు. తను 2008 నుండి ఎమ్మెల్సీ, డీజీకే బుల్, హెచ్ వై టివి, మోజో టీవీ, జైకిసాన్ టీవీ మొదలుకొని ఆదాబ్ హైదరాబాద్, హెచ్ఎం టీవీ లాంటి వివిధ పత్రికల్లో చానల్లో పనిచేసిన అనుభవాలను పంచుకున్నారు. తను అందరితో కలివిడిగా ఉండేవాడని, ఎవరితో వృత్తిపరంగా కానీ వ్యక్తిగతంగా కానీ విభేదాలు పెట్టుకోకుండా మెదులుకునేవాడని జర్నలిస్ట్ గిరి మరణం నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు తీరని లోటని పలువురు అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, బిఆర్ఎస్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, తొంట అంజయ్య, టెంపుల్ చైర్మన్ సుధాకర్ యాదవ్, శశిధర్ రెడ్డి, నరసింహా రెడ్డి, మేరాజ్ ఖాన్, పలువురు జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ జర్నలిస్టులు, సామాజిక సేవ కార్యకర్తలు మెట్టు శ్రీధర్ , బంధం కొమ్ము సాయి, ఓం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు వ్యవసాయ పనిముట్లు

- ఐదు ఎకరాలలోపు 50శాతం, పెద్ద కారు రైతులకు 40 శాతం సబ్సిడీ



| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | 79665 | 95622 | 159370 |
| 8 | పవర్ వీడర్ 5 HP | SUNTECH AGRI EQUIPMENTS INDIA PVT LTD,SECUNDERABAD | 31875 | 37875 | 61875 |
| 9 | పవర్ వీడర్ 9 HP | SUNTECH AGRI EQUIPMENTS INDIA PVT LTD,SECUNDERABAD | 63656 | 69656 | 93656 |
| 10 | పవర్ వీడర్ KISAN KRAFT 5 HP | KISAN KRAFT LIMITED,BANGALORE | 29530 | 23624 | 59060 |
| 11 | బ్రష్ కట్టర్ | SUNTECH AGRI EQUIPMENTS INDIA PVT LTD,SECUNDERABAD | 11800 | 14160 | 23600 |
| 12 | బ్రష్ కట్టర్ | SUNTECH AGRI EQUIPMENTS INDIA PVT LTD,SECUNDERABAD | 11300 | 13560 | 22600 |
| 13 | పవర్ వీడర్ 5.5 HP | VR AGRO EQUIPMENTS,allagadda | 49060 | 57060 | 89060 |
| 14 | కల్టివేటర్ -11 టైన్ | BR REDDY ENTERPRISES,KORUTLA | 22735 | 27282 | 45470 |
| 15 | MB ప్లగ్ 2 బాటమ్స్ | BR REDDY ENTERPRISES,KORUTLA | 21560 | 25872 | 43120 |
| 16 | పవర్ వీడర్ 5.1 HP | VST TILLERS TRACTORS LTD,BANGLORE | 35155 | 46310 | 70310 |
| 17 | పవర్ వీడర్ 5.5 HP | VST TILLERS TRACTORS LTD,BANGLORE | 30470 | 36940 | 60940 |
| 18 | పవర్ వీడర్ 5.4 HP | VST TILLERS TRACTORS LTD,BANGLORE | 35155 | 46310 | 70310 |
| 19 | విత్తనాలు మరియు /యెరువుల గొర్రు 9 టైన్ | ROHITH KRISHI INDUSTRIES PRIVATE LIMITED | 72030 | 77030 | 97030 |
| 20 | విత్తనాలు మరియు /యెరువుల గొర్రు 7 టైన్ | ROHITH KRISHI INDUSTRIES PRIVATE LIMITED | 60780 | 65780 | 65780 |
| 21 | వరి గడ్డి బేలర్ -310 | JAYSAN AGRI INDUSTRIAL | 167815 | 201378 | 335630 |
| 22 | వరి గడ్డి బేలర్ -312 | JAYSAN AGRI INDUSTRIAL | 168750 | 202500 | 337500 |
| 23 | మొక్కజొన్న షెల్లర్ | AMAR AGRICULTURE IMPLEMENT WORKS | 181250 | 201250 | 281250 |
| 24 | [illegible] | AMAR AGRICULTURE IMPLEMENT WORKS | 145310 | [illegible] | [illegible] |

**హత్నూర, నవంబర్ 21,(సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా, హత్నూర మండలం 2025-26 సంవత్సరానికి సంబంధించిన వ్యవసాయ యంత్రాంగ ఉప మిషన్ సమం సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకానిజేషన్ వారు రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్ల పంపిణీకి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందనీ మండల వ్యవసాయ అధికారి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల యాంత్రీకరణను పెంపొందించడానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఈ పథకం కింద ఎస్ సి , ఎస్ టి, మహిళా, చిన్న , సన్నకారు రైతులకు (5 ఎకరాల లోపు భూమి ఉన్నవారికి) 50 శాతం సబ్సిడీ, ఇతర పెద్దకారు రైతులకు 40 శాతం సబ్సిడీ అందజేయనున్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ యాంత్రీకరణ పథకాలలో లబ్ది పొందని రైతులకు ప్రాధాన్యత ఇవ్వబడనుందని తెలిపారు. రైతులకు బ్యాటరీ/చేతి పంపులు, పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, బ్రష్ కట్టర్, కల్టివేటర్, ఎంబి ప్లగ్ కేజ్ వీల్స్ వంటి వివిధ వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. రోటవేటర్లు, కల్టివేటర్లు, ఎంబి ప్లగ్ , కేజ్ వీల్స్ కోరేవారు తమ పేరున ట్రాక్టర్ ఆర్ సి ఉండటం తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారి స్పష్టం చేశారు.కావలసిన ధృవపత్రాలు దరఖాస్తు ఫారం, పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ ఆర్ సి జిరాక్స్ (పరికరాల అవసరాలపై ఆధారపడి తప్పనిసరి) లబ్ధిదారుల ఎంపిక అనంతరం, సంబంధించిన పరికరాన్ని సరఫరా చేసే కంపెనీ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ (డి డి) చెల్లించాలని తెలిపారు.

# ఇల్లు దగ్ధం రైతు కుటుంబానికి భారీ నష్టం



**ఝరాసంగం (మొగడంపల్లి) నవంబర్ 21 (సిరి న్యూస్) :** మొగడంపల్లి మండల పరిధిలోని ధనశ్రీ గ్రామానికి చెందిన రైతులు కామన్న, మల్ రెడ్డి ఇల్లు శుక్రవా రం షార్ట్ సర్క్యూర్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది. మధ్యాహ్నం ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సుమారు 50 లక్షల నష్టపోయినట్లు రైతులు తెలిపారు. ఇంట్లో 100 సోయాబీన్ బస్తాలు, నిత్యవసర వస్తువులు, వంట సామాగ్రి, నగదు బంగారం వెండి ఆభరణాలు కాలిపోయాయి అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేశారు. రైతులా కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## చౌటాకూర్ మండల్ లో ఉమ్మడి మెదక్ జిల్లాలో కొక్కో టోర్నమెంట్

- టవర్నమెంట్ కీ వచ్చిన వారికి అరటి పండ్లు పాలు పంపిణీ
- అందోల్ అంబేద్కర్ యువజన నాయకుడు తాలూకా లక్ష్మణ్



**చౌటకూర్ నవంబర్ 21 (సిరిన్యూస్) :** ఉమ్మడి మెదక్ జిల్లా చౌటకూర్ మండలం, చౌటకూర్ గ్రామంలో బాలుర కొక్కో క్యాంపు పది రోజులపాటు జరుగుతుంది. ఈ క్యాంపుకు వచ్చిన బాలురకు క్యాంపు ముగిసే వరకు ఆరేటి పండ్లు పంపిణీ, మరియు పాల పంపిణీ డొనేట్ చేస్తానని ఆందోల్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తాలూకా లక్ష్మణ్ హామీ ఇచ్చారు. క్యాంపుకు వచ్చిన కోకో టీం చౌటాకూర్ లో తాలుకా లక్ష్మణ్ కి శాలువతో సన్మానించి ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు క్యాంపుకు వచ్చిన బాలురు తెలియజేశారు. కార్యక్రమంలో పి ఈ టి లు తరుణ్ రాజ్, బిందు, కాశి తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చాడు.. ఆచరణలో పెట్టాడు

- సొంత నిధులతో తాత్కాలిక రోడ్డు పనుల మరమ్మతులు







**జహీరాబాద్ నవంబర్ 21 (సిరిన్యూస్) :** పైడి గుమ్మం నుండి కోహీర్ కు వెళ్లే మార్గం పూర్తిగా గుంతల మాయంగా మారి,రాకపోకలకు త్రీవ ఇబ్బందులు కలుగుతున్నందున ఆటో యూనియన్ వారు రోడ్డుపై బైఠాయించి వారి అందులనా వ్యక్తం చేశారు.. ఈ సమాచారం తెలుసుకున్న పేడిగుమ్మలు మాజీ ఎంపీటీసీ జ్ఞాన రత్నం నేరుగా గ్రామ పెద్దలతో కలిసి వారి వద్దకు వెళ్లి ఈ పాడైపోయిన మరియు గుంతల మాయంగా మారిన రోడ్డు తన సొంత డబ్బులతో తాత్కాలిక మరమ్మతులు చేపడతానని వారికి హామీ ఇచ్చి గత సంవత్సరములో మన గ్రామానికి ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్,మాజీ మంత్రివర్యులు డాక్టర్ చంద్రశేఖర్ గా చంద్రశేఖర్ సహకారంతో నూతన రోడ్డు వేయుటకు వారు సాంక్షన్ చేయించడం జరిగింది కానీ కాంట్రాక్టర్ల ఆలస్యంతో రోడ్డు పనులు జరగడం లేదు కావున తొందరలోనే ప్రభుత్వ అధికారులతో మాట్లాడే శాంక్షన్ అయినా రోడ్డును చేయించుకుందాం అని వారికి హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పైడిగుమ్మల్ మాజీ ఉపసర్పంచ్ మల్లన్న పటేల్ సీనియర్ నాయక్ కాంగ్రెస్ నాయకులు దావీదు కాంగ్రెస్ నాయకులు సుమన్ ఆటో యూనియన్ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మండలాలకు ఎన్నికల ఇన్‌చార్జిల నియామకం



**పటాన్ చెరు, నవంబర్ 21 (సిరి న్యూస్):** వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం నియోజక వర్గంలో నీ అన్ని మండలాలకు ఇంచార్జి లను బి ఆర్ ఎస్ పార్టీ నియమించింది. ఈ మేరకు పార్టీ నియోజక వర్గం ఇంచార్జి ఆదర్శ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో, పటాన్‌చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ నివాసంలో ఈ సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పటాన్‌చెరు నియోజకవర్గంలోని గుమ్మడి దల మండలంలో ఎనిమిది, పటాన్‌చెరు మండల పరిధిలో ఉన్న మూడు గ్రామ పంచాయతీ ఎన్నికలపై సమగ్ర చర్చ చేపట్టారు. ఈ సందర్భంగా గుమ్మడి దల మండలానికి ఇన్‌చార్జ్‌లుగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సీ జీ ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, పరిశీలకులుగా నియమించారు. అలాగే జిన్నారం మండలానికి మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, జిన్నారం సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్‌లను నియమించారు. ఇక పటాన్ చెరు మండలానికి వస్తె కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ లను ఇన్‌చార్జ్‌లుగా నిర్ణయించారు. రామ చంద్ర పురం మండలానికి తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమీ రెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తోంట అంజయ్య, తెల్లాపూర్ మాజీ వైస్ మునిసిపల్ చైర్మన్ రాములు గౌడ్‌లను పరిశీలకులుగా నియమించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పటాన్ చెరు నియోజక వర్గంలో ఉపఎన్నికలు ఎప్పుడు వచ్చినా, బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగుర వేయడానికి పార్టీ పూర్తిగా సిద్ధంగా ఉందని, ఉప ఎన్నికలను ధైర్యంగా ఎదుర్కొనేందుకు క్యాడర్ సర్వ సన్నద్ధంగా ఉందని పేర్కొన్నారు. అంతేకాక, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తేలిపోయిందని అన్నారు. పట్టణం నుంచి గ్రామాల వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ శక్తివంతంగా పోరాడేందుకు సిద్ధంగా ఉందని, పటాన్ చెరు నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు బీఆర్ఎస్ పార్టీ ముందుంటుందని నాయకులు స్పష్టం చేశారు. నియోజకవర్గంలో బలమైన బీఆర్ఎస్ పార్టీ క్యాడర్ ఉందని, రాబోయే స్థానిక పంచాయతీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పటాన్ చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరు డివిజన్ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తోంట అంజయ్య, జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, జిన్నారం సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సీ జీ ఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# మందిర పునః నిర్మాణంలో భాగస్వామ్యం ఉండటం సంతోషకరం



**సదాశివపేట. నవంబర్ 21 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలోని 8వ వార్డ్ హనుమాన్ నగర్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి మందిరం పునః నిర్మాణం భాగస్వామ్యం ఉండాలని మార్కెట్ కమిటీ డైరెక్టర్ (చిరు) చిరంజీవి 1,11,111 (ఒక లక్ష పదకొండు వేల ఒకవంద పదకొండు) రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మాట్లాడుతూ శ్రీ వీరాంజనేయ స్వామి మందిర పునర్నిర్మాణం లో భాగంగా తన వంతు సహకారం అందించడం తనకు సంతోషకరంగా ఉందన్నారు. ఆ భగవంతుడి దయవల్ల సకాలంలో వర్షాలు కురిసే పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని కోరుకుంటునన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్, ఈశ్వర మార్కండేయ మందిర కమిటీ చైర్మన్ వెంకన్నబాబు, లడ్డు కాంగ్రెస్ నాయకులు బెజుగం దత్తు, శరత్ చంద్ర, బిట్ల ప్రేమ్ కుమార్, ముగిటి భరత్ అలయ కమిటీ సభ్యులు శివకొటి, పవన్ బజజ్, సంగమేశ్వర్ పాల్గొనడం జరిగింది.





దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం స్వామివారి హుండీ ఆదాయాన్ని లెక్కించారు.85 రోజులకు గాను రూ. 33 లక్షల 66 వేల 477 రూపాయల (33, 66,477) ఆదాయం వచ్చింది. తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులు కానుకల రూపంలో స్వామి వారి హుండీలో వేసిన నగదు, నాణేలు లెక్కించారు.భక్తులు సమర్పించిన బంగారు వెండి ఆభరణాలను తిరిగి హుండీ లోనే వేశారు.నరసింహ సేవాసమితి హైదరాబాద్ సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది, లెక్కింపులో పాల్గొన్నారు.హుండీ లెక్కింపు పర్యవేక్షకులుగా దేవాదాయ శాఖ అధికారి రంగారావు ఉన్నారు.ఆలయ కార్యనిర్వహణ అధికారి శివ రుద్రప్ప, ఆలయ చైర్మన్ చంద్రశేఖర్, పాలకమండలి సభ్యులు, మల్లయ్య స్వామి, శివ కుమార్, నవాజ్ రెడ్డి, మల్లప్ప, బసయ్య స్వామి, ఝరాసంగం ఎస్.ఐ క్రాంతి కుమార్ పాటిల్, నారాయణ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**ఝరాసంగం (సిరి న్యూస్):**

# రసాయన శాస్త్రంలో శివకృష్ణకు పీహెచ్‌డీ



**పటాన్ చెరు, నవంబర్ 21 (సిరి న్యూస్):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి శివకృష్ణ ముచ్చకాయల డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'సెమీసాలిడ్, లిక్విడ్ డోసేజ్ ఫార్ములేషన్ల కోసం మల్టీవియారిట్ విధానాన్ని ఉపయోగించి గ్రీన్ క్రోమాటోగ్రాఫిక్ పద్ధతుల అభివృద్ధి'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ విష్ణు నందిమల్ల శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.బీటామెథాసోన్ డిప్రొపియోనేట్, కెటోకొనజోల్, ఫ్లూసినోలోన్ అసిటోనైడ్, మైకోఫెనోలేట్ మోఫిటిల్ విశ్లేషణ కోసం డిజైన్ ద్వారా నాణ్యత సూత్రాల ఆధారంగా పర్యావరణ అనుకూలమైన, ఖచ్చితమైన, సమయానుకూలమైన క్రోమాటోగ్రాఫిక్ పద్ధతులను డాక్టర్ శివకృష్ణ అభివృద్ధి చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ పద్ధతులు అశుద్ధ ప్రొఫైలింగ్, స్థిరత్వ పరీక్ష, మిశ్రమ పరీక్ష విశ్లేషణలో మెరుగుదలను అందించడమే గాక, ప్రమాదకర ద్రావకాల తగ్గింపు, ఖర్చు, విశ్లేషణ సమయాన్ని అనుమతిస్తాయన్నారు. అన్ని పద్ధతులు యూఎస్ పీ, ఐసీహెచ్ మార్గదర్శకాల ప్రకారం ధృవీకరించ బడడమే గాక, గ్రీన్ అనలిటికల్ మెట్రిక్ లను ఉపయోగించి అంచనా వేసి, వాటి పర్యావరణ స్థిరత్వాన్ని నిర్ధారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం ఎల్సీఎంఎస్ ఉపయోగించి తెలియని ఒత్తిడి మలినాలను కూడా గుర్తించడమే గాక, అభివృద్ధి చెందిన పద్ధతుల దృఢత్వం, స్థిరత్వాన్ని సూచించే సామర్థ్యాన్ని బలోపేతం చేశాయన్నారు. డాక్టర్ శివకృష్ణ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కార్తీక పౌర్ణమి ముగింపుతో గంగమ్మకు హారతి



**గుమ్మడిదల, నవంబర్ 21 (సిరి న్యూస్) :** కార్తీక పౌర్ణమి ముగింపు సందర్భంగా మహిళలు పులి పాడ్యమి పూజా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మండల కేంద్రమైన గుమ్మడిదలలో నిత్యం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మహిళలు పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి ముగింపు కావడంతో స్థానికంగా గల ఎర్ర చెరువులో ఉదయాన్నే పూజలు నిర్వహించిన అనంతరం చెరువులో అరటి బెరడులో పెట్టిన వత్తిలాంటి దీపాలను నీళ్లలో వదిలి గంగమ్మకు హారతి ఇచ్చారు.

# రేవణ సిద్దేశ్వర ఆలయంలో కార్తీక మాసం ముగింపు పూజలు




**ఝరాసంగం నవంబర్ 21 సిరి న్యూస్):** మండల పరిధిలోని ఈదులపల్లి గ్రామ శివారులోని జగద్గురు రేవణ సిద్దేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం ముగింపు శుక్రవారం ఆలయ నిర్వాహకులు నిర్వహించారు. ముగింపు సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పూజలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామి వారికి రుద్రాభిషేకం, కేదారేశ్వర స్వామి వ్రతం, కుంకుమార్చన వంటి ప్రత్యేక పూజలను నిర్వహించారు.అనంతరం ఆలయ పీఠాధిపతి శివ లీలమ్మ ,ఆలయ అర్చకులు రేవన సిద్దయ్య స్వామి, గురుజువాడ జగన్, రాజు పాల్గొన్నారు



# అందోల్ చెరువు కట్టపై ఎండిపోతున్న పచ్చని గడ్డి

- నిమ్మకు నీరెత్తినట్టు అధికారుల నిర్లక్ష్యం
- పట్టించుకోని మున్సిపల్ కమిషనర్ రవీందర్

**అందోల్ నవంబర్ 21 (సిరిన్యూస్) :** అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అందోల్ పెద్ద చెరువు కట్టపై సుందరి కరణం చేస్తాము అని చెప్తూ లక్షల రూపాయలు వేచించి కట్ట దిగువ భాగాన పచ్చని గడ్డితో నిర్మించినటువంటి ప్రాంతాన్ని ఎండకు ఎండిపోతున్న స్థానికంగా ఉన్న అధికారులు మున్సిపల్ కమిషనర్ ఏ రవీందర్ పట్టించుకోవడం లేదు. వారి కంటికి కనబడడం లేదా ఎక్కడైనా ఒక మొక్క ఎండిపోతునే పైన్లు వేసి ఉద్యోగాల నుంచి సస్పెండ్ చేసిన దాకాలు ఉన్నాయి. ఇక్కడ లక్షలు వేచించి నేర్పించినటువంటి గడ్డి గ్రీన్ రూపంలో ఉండాల్సింది, కానీ ఎండిపోతున్న అధికారుల నిర్లక్ష్యం సిబ్బంది నిర్లక్ష్యం అసలు ఇది ఎవరి పరిధిలో ఉన్నదో తెలియని పరిస్థితి ఉన్నత అధికారులు కలెక్టర్ ఈ అందోల్ పెద్ద చెరువు కట్టపై నిర్మించినటువంటి దీనికి ఒక మినీ ట్యాంక్ బండ్ అని నామకరణం చేశారు. ఇక్కడ గ్రీన్ గడ్డి ఎండిపోతున్న నిత్యం అదే దారిలో వెళుతూ ఉంటారు అధికారులు మరి ఏ అధికారికి ఇంటికి కనబడడం లేదా కమిషనర్ వెనికేసుకు రావడంతో ఆశ్చర్యం ఏంటి దీనిపై వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ ఏ రవీందర్ పై చర్యలు తీసుకొని స్థానికంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకొని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.









# ఉస్మాన్ నగర్‌లో ఉద్రిక్తత

**అమీన్ పూర్, నవంబర్ 21, (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లాలోని తెల్లాపూర్ మునిసిపాలిటీ పరిధి ఉస్మాన్ నగర్ ప్రాంతంలో శనివారం స్వల్ప ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కోర్టు స్టే ఆర్డర్‌ను పట్టించుకోకుండ మునిసిపల్ అధికారులు పేదవారి ఇళ్లను కూల్చివేశారన్న కారణంగా స్థానికులు రోడ్డెక్కారు, లంచాలు ఇచ్చిన వారి వదిలేసి ఇవ్వని వారిని ఇబ్బందులు పెడుతూ కూల్చివేదలతో తమరిని భయభ్రాంతులకు చేస్తూ బిల్డర్లకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలతో నిరసనకారులు తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూల్చివేతలు జరుగుతున్న ప్రదేశంలోనే రోడ్డు పై ఇనుప రాడ్లు, ఇనుప వస్తువులను రోడ్డుపై వేసి రాస్తారోకో చేపట్టిన నిరసనకారులు, పేదవారి నిర్మాణాలపై ఏకపక్షంగా దాడి జరుగుతోందని ఆరోపించారు. కమిషనర్ స్వయంగ అక్కడికి వచ్చి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, "కమిషనర్ డౌన్ డౌన్", అంటూ నినాదాలు చేస్తూ రోడ్డుపై నిరసన తెలిపారు, రోడ్డు జామ్ కావడంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని నిరసనకారులతో చర్చలు జరిపి పరిస్థితిని నియంత్రించారు. అనంతరం బాధితులు తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట కూర్చొని బైఠాయించి నిరసనను కొనసాగించారు. అనంతరం తమకు న్యాయం చేయాలని మున్సిపల్ అధికారికి వినతి పత్రం అందజేశారు.

# పంచాయతీ ఎన్నికల కోసం సమన్వయంతో అన్నిఏర్పాట్లు చేపట్టాలి

- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్
- ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్



**సంగారెడ్డి నవంబర్ 21 (సిరి న్యూస్) :** పంచాయతీ ఎన్నికల కోసం అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ నుండి జిల్లాలోని ఎంపీడీవోలు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడారు. స్టేజ్ వన్, స్టేజ్ టు రిటర్నింగ్ అధికారుల నియామకం శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలు, తిరిగి ఎన్నికల నిర్వహణ తర్వాత ఎన్నికల సామాగ్రి స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని అధికారుల ఆదేశించారు. అలాగే బీసీ రిజర్వేషన్ విషయంలో బీసీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరించి చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలపై ఫిర్యాదులను స్వీకరించి, షెడ్యూల్ ప్రకారం తుది జాబితా ప్రకటించాలని పేర్కొన్నారు . ప్రశాంత వాతావరణంలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరిగేలా అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ డి పి ఓ సాయి బాబా , ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మైదాన ప్రాంత గిరిజనులకు ఎమ్మెల్యే ఎంపీ సీట్లు కేటాయించాలి

**చౌటాకుర్ నవంబర్ 21 (సిరిన్యూస్) :**మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోవర్ధన్ నాయక్ అసెంబ్లీ పార్లమెంట్ స్థానాల్లో మైదాన ప్రాంత గిరిజనులకు సీట్లు కేటాయించాలని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్రంలో ఉండే మొత్తం గిరిజనులు జనాభా ప్రకారం రిజర్వేషన్లు బడ్జెట్ ఇతర సౌకర్యాలు లభిస్తాయి అన్నారు. 2014 అమెఖ్య ఆంధ్రప్రదేశ్లో గిరిజనులకు 6 శాతం లభించే రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తదుపరి పెరిగిన జనాభా ప్రకారం గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు పెరిగాయి. గిరిజనులకే అసెంబ్లీలో 12, పార్లమెంట్లో రెండు సీట్లు కేటాయించాలని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు లభించే రిజర్వేషన్లకు అదనంగా వారి జనాభా ప్రకారం మిగతా మైదాన ప్రాంత జిల్లాల గిరిజనులకు వారికి లభించవలసిన ఏడు శాతం రిజర్వేషన్లు కల్పించి అసెంబ్లీ మరియు స్థానాల యందు మైదాన ప్రాంతాలు నివసించే గిరిజనులకు రిజర్వేషన్ ఇవ్వకుండా ఘోరమైన అన్యాయం చేశారని జైపాల్ నాయక్ అన్నారు. రాష్ట్ర గిరిజన జనాభాలో 70% మైదాన ప్రాంత జిల్లాలో మహబూబ్నగర్ , మెదక్, రంగారెడ్డి, నిజాంబాద్, కరీంనగర్, నల్గొండ, హైదరాబాద్ అసెంబ్లీ పార్లమెంట్ లో మైదాన ప్రాంత గిరిజనులకు సీట్లు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్, జోగిపేట మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మోహన్లాల్, మంజ నాయక్, మాజీ ఎంపిటిసి సుదర్శన్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

